# ప్రభుత్వశాఖల్లో ఖాళీలు 66,309

- **జాబ్ క్యాలెండర్ ప్రకటించి భర్తీకి చర్యలు**
- **అసెంబ్లీలో వెల్లడించిన ప్రభుత్వం**

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వశాఖల్లో 66,309 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రభుత్వం వెల్లడించింది. మొత్తం మంజూరైన పోస్టులు 7,71,177 కాగా 5,29,868 మంది శాశ్వత ఉద్యోగులున్నారని గురువారం అసెంబ్లీకి ఇచ్చిన సమాధానంలో పేర్కొంది. 1,75,000 మంది ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులు పని చేస్తున్నారని తెలిపింది. ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటించడం ద్వారా ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వివరించింది. రాష్ట్రంలో శాఖలవారీ ఖాళీ పోస్టులు, వాటి భర్తీకి తీసుకుంటున్న చర్యలపై తెదేపా ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, అనగాని సత్యప్రసాద్, మంతెన రామరాజు, ఏలూరి సాంబశివరావు అడిగిన ప్రశ్నకు ఆర్థికశాఖ సమాధానం ఇచ్చింది. '2021-22 సంవత్సరానికి 10,143 పోస్టుల్ని భర్తీ చేసేందుకు 2021 జూన్ 18న ఆర్థికశాఖ ఉత్తర్వులిచ్చింది. 22,306 పోస్టుల మంజూరు, భర్తీకి ప్రభుత్వం వివిధ జీవోలకింద అనుమతినిచ్చింది' అని పేర్కొంది.

## శాఖలవారీగా మంజూరైన పోస్టులు, పనిచేసే ఉద్యోగులు

| శాఖ | మంజూరైన పోస్టులు | పనిచేస్తున్న శాశ్వత ఉద్యోగులు |
|---|---|---|
| వ్యవసాయ, సహకార | 11,329 | 6,906 |
| పశు సంవర్ధక, మత్స్య | 10,017 | 6,228 |
| బీసీ సంక్షేమం | 3,831 | 2,093 |
| అటవీ పర్యావరణ | 5,459 | 2,890 |
| ఉన్నత విద్య | 15,818 | 5,193 |
| ఇంధన | 154 | 87 |
| పాఠశాల విద్య | 2,20,266 | 1,73,713 |
| పౌరసరఫరాలు, తూనికలు | 1,889 | 1,105 |
| ఆర్థిక | 5,750 | 3,873 |
| సాధారణ పరిపాలన | 8,057 | 4,859 |
| గ్రామ/వార్డు సచివాలయం | 5 | 3 |
| ఆరోగ్య, కుటుంబ సంక్షేమ | 47,926 | 26,094 |
| హోంశాఖ | 87,784 | 69,869 |
| గృహనిర్మాణ | 31 | 17 |
| జలవనరులశాఖ | 20,853 | 13,817 |
| పెట్టుబడులు, మౌలిక సౌకర్యాలు | 471 | 155 |
| పరిశ్రమలు, వాణిజ్యం | 1,745 | 970 |
| ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ | 29 | 12 |
| కార్మిక, ఫ్యాక్టరీలు, బీమా సేవలు | 2,843 | 1,596 |
| న్యాయ | 12,791 | 8,053 |
| లెజిస్లేచర్ | 812 | 326 |
| పుర పరిపాలన, పట్టణాభివృద్ధి | 86,678 | 56,282 |
| మైనారిటీ సంక్షేమం | 105 | 67 |
| పీఈ | 22 | 7 |
| ప్రణాళిక | 1,383 | 1,004 |
| పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి | 1,50,293 | 98,944 |
| రెవెన్యూ | 35,344 | 23,517 |
| ఆర్టీజీ | 4 | 2 |
| నైపుణ్యాభివృద్ధి, శిక్షణ | 8,395 | 3,985 |
| సాంఘిక సంక్షేమం | 16,598 | 10,160 |
| రవాణా, రహదారులు, భవనాలు | 8,331 | 4,649 |
| మహిళా,శిశు సంక్షేమం, వృద్ధుల సంక్షేమం | 5,071 | 2,768 |
| యువజన, పర్యాటక, సాంస్కృతిక | 1,093 | 624 |
| **మొత్తం** | **7,71,177** | **5,29,868** |